Environmentalists have also raised concerns over monitoring gaps. While forest fires are tracked in real time from Dehradun, with alerts sent to field officials, they questioned why similar systems are not in place to regulate night-time vehicle movement. Allegations have surfaced that some vehicles use fake slips to pass through the core area after 10 pm, violating existing rules. They have suggested installing speed guns, strengthening night patrols and imposing strict penalties to curb violations.Experts also noted that, as per Road Transport Authority norms, vehicle movement should be regulated based on road capacity. Despite the core area having a single road, heavy multi-axle vehicles continue to ply regularly.Forest officials said around 50 animals were killed in road accidents in 2025, ranging from reptiles to deer.Field Director of Kawal Tiger Reserve, S Shantharam, said the core area road is a state road stretching about 120 km and vehicles often travel at high speed. He said barricades are being set up at around 15 locations to control speedHe added that while police conduct checks such as drunk driving enforcement, the forest department is independ-

# JNTU-GV Signs MOU With Germany’s Reutlingen

Visakhapatnam: Jawaharlal Nehru Technological University–Gurajada, Vizianagaram (JNTU-GV) has signed a pact with the Knowledge F oundation Reutlingen University (KFRU), Germany, to launch a 5-year International Integrated Bachelor’s and Master’s programme. The collaboration will provide international-standard education in Prof essional Sof tware Engineering, Digital Engineering, and Management. Students will earn a Bachelor’s Degree from JNTU-GV and a Master’s Degree from Reutlingen University, one of Germany’s institutions established in 1855. Also Read - Bure aucratic Reshuffle: IAS Officers Transferred In Andhra Pradesh The programme is set to begin in the academic year 2026. As part of the agreement, two top-ranking students, one male and one female, will be offered a one-month free internship in Ger many. Nallaparaju Bangara Raju, CEO of Indo-Euro Sync hronisation, played a key role in finalising the MoU, while Project Lead Nikhileshwar Ventaddu coordinated programme activities. Alongside the academic collaboration, Bangara Raju announced a skill development initiative for ITI Electrician candidates, offering free German language training. Candidates who qualify for the German A2 Level Certification will be provided employment opportunities in Germany through authorised channels. Registrations are open via the JNTU-GV website.ead - Naidu, Pawan Kalyan Caead - Naidu, Pawan Kalyan Conouth for international careers by equipping them with language proficiency, communication skills, and orientation towards German workplace culture. Vice-chancellor VV Subbarao said the collaboration reflects JNTU-GV’s commicellor VV Subbarao said the collaboratiotment to global emploworkplace culture. Vice-chancellor VV Subbarao said the collaboration reflects JNTU-GV’s commitment to global emplo Also Read - Naidu, Pawan Kalyan Congratulate Suvendu Adhikari on Swearing-in as WB CM The initiative aims to prepare Indian youth for international careers by equipping them with language proficiency, communication skills, and orientation towards German workplace culture. Vice-chancellor VV Subbarao said the collaboration reflects JNTU-GV’s commitment to global employability, skill development, and industry-integrated education. The pact, in the form of an MoU, was signed under the leadership of Prof Subbarao and registrar-in-charge Prof D Rajya Lakshmi, in the presence of the directors Prof G Swami Naidu, Prof SK Vali, Prof G Jaya Suma, Prof GJ Naga Raju, the principal-in-charge Prof KCB Rcellor VV Subbarao said the collaboratioao, and the heads of various de partments. Universit y officials expressed confidence that the partnership would create world-class educational and employment opportunities for students and strengthen global academic and industrial integration.

# తమిళనాట భేతాళ ప్రశ్నలు...??

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగాచూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఒకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట



గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.




## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

**• విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం**

**చెన్నై,మే9:** తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

**• మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ**



**కోల్‌కతా,మే9:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

**• పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు**


**న్యూఢిల్లీ,మే9:** భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను



ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

## మలమల మాడే ఎండల్లో... దినదిన గండంగా రైతులు!

వరి కోతలు కోసి ఇరవై ఏడురోజులు దాటింది. ఇరవై రోజుల వరకు కొనుగోలు చేసే నాథుడే లేడు. ప్రతిరోజు ఎండల్లో వడ్లను ఎండబెట్టడం కొరకు నేర్పుతూ కుప్పలు పోస్తూ మండేఎండల్లో శ్రమిస్తూ రైతులు వడదెబ్బకు తల్లడిల్లి పోతున్నారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వరి కొనుగోలు చేయమని మొండికేసింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఏమి పట్టనట్లు ఉదాసీనంగా ఉంది. లక్షలాదిమంది తెలంగాణ, దేశంలోని రైతాంగం దిక్కుతోచక ఎండల్లో వరి కుప్పల మధ్యనే ఇంటిల్లిపాది, కూలీల జీవితం గడిచిపోతోంది. వరి కుప్పలు కాంటాలు వేసి లారీలలో మిల్లులకు చేర్చే విలువైన కాలంలో ఇరవై రోజులు వృథాగా గడిచిపోయింది. తెలంగాణలో ప్రతి 40 కిలోల బస్తాకు మిల్లర్లు వడ్లు కేజీల చొప్పున దర్జాగా దోచుకుంటున్నారు. అంటే ప్రతి క్వింటాల్‌కు 8 కిలోల చొప్పున దిగ్గోస్తున్నారు. ప్రతి రైతు క్వింటాలుకు 190 రూపాయలు మిల్లర్లకు అర్పిస్తున్నారు. తెలంగాణలో మొత్తం వరి ధాన్యం సేకరణ ను గణిస్తే మిల్లర్ల రూ.వేల కోట్ల భారీ దోపిడీ తేలుతుంది.కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యం కాంటా కోసం క్వింటాలకు అరవై రూపాయలు ప్రతి రైతు అధికారికంగా హమాలీ చెల్లిస్తున్నారు. క్వింటాలుకు 8 కిలోల మిల్లర్ల దోపిడీ 190 రూపాయలు. క్వింటాలకు మిల్లు వద్ద హమాలీ దోపిడీ రెండు రూపాయలు.ఈ లెక్కన ప్రతి క్వింటాలుకు రైతు 252 రూపాయలు, వంద క్వింటాళ్లకు ప్రతి రైతు 26,200 నష్టపోతున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఆదివారం



కురిసిన అకాల వర్షాలు రైతులకు ఎనలేని నష్టాన్ని మిగిల్చాయి. కల్లాళ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట తడిసిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మామిడి, నిమ్మ, బత్తాయి తోటల్లో కాయలు నేలరాలి భారీ నష్టం వాటిల్లింది. సూర్యాపేటలో ధాన్యం నీటి పాలయ్యింది. ఖమ్మం, కొత్తగూడెం అనేక జిల్లాల్లో వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం సోధన పల్లి కొనుగోలు కేంద్రంలో తడుస్తున్న ధాన్యాన్ని రక్షించుకునేందుకు టార్పాలిన్ కప్పుతుండగా పిడుగుపాటుకు గుర్రై రైతు నీలం వెంకన్న మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టిన గౌరయ్య సాయంత్రం నాలుగు గంటల సమయంలో మబ్బులు పడుతుండడంతో ధాన్యాన్ని కుప్పపోస్తూ కుప్పకూలిపోయాడు. రైతుల ఈ దుస్థితికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి.**గోనె సంచులు లేవు.. గోదాములు లేవు** రాష్ట్రంలో మక్కల అమ్మకం రైతులకు పెనుగండంగా మారింది. మద్దతు ధర 2400 ఉంటే, బహిరంగ మార్కెట్లో మక్కలు క్వింటాలుకు 1600-1700 పలుకుతుంది. మద్దతు ధర కంటే రూ.800 ప్రతి రైతు క్వింటాలుకు నష్టపోతున్నారు. రైతు సంఘాలు ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు మక్కల కొనుగోలు బాధ్యతను మార్క్‌ఫెడ్‌కు అప్పగించారు.

నిలువకు మౌలిక సదుపాయాలు గోదాములు లేకపోవడం వల్ల మార్క్‌ఫెడ్, ఫ్యాక్స్ సహకార సంఘాలకు దిన దిన గండంగా మారింది. రాష్ట్రంలో గత యాసంగిలో నాలుగు లక్షల ఎకరాల మక్కల సాగైతే, ఈ యాసంగిలో రైతులు 16.25 లక్షల ఎకరాలలో మక్కలు సాగు చేశారు. ప్రతి ఎకరాకు 23.50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అలా 43.2 0 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలు ఉత్పత్తి కావడంతో మార్క్‌ఫెడ్ తల పట్టుకుంది.గోనె సంచులు లేవు. సంచుల సరఫరా కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. గోనె సంచులు తీసుకువచ్చిన రైతుల మక్కలను మాత్రమే ప్యాక్స్ సంఘాల నాయకులు కాంటాలు వేస్తున్నారు. హమాలీల సమస్య తీవ్రంగా ఉంది. గోదాములు లేక కాంట వేసిన మక్కలను నిలువ చేయడం మార్క్ ఫెడ్ కు ప్రధాన సమస్యగా మారింది.

# హనుమాన్ చాలీసా ఎలా పుట్టింది తులసీదాసుకు ప్రత్యక్షమైన ఆంజనేయస్వామి అద్భుత గాథ!



ఆపదల నుంచి రక్షించే హనుమంతుని ప్రసన్నం చేసుకునే స్తోత్రాలలో విశేషమైన స్తోత్రం హనుమాన్ చాలీసా! హనుమాన్ చాలీసాను క్రమం తప్పకుండా పఠించడం వల్ల దుష్టశక్తులు, ప్రతికూల శక్తుల నుంచి దైవిక రక్షణ లభిస్తుందని విశ్వాసం. ముఖ్యంగా ఏలినాటి శని, రాహు-కేతు దోషాల వంటి గ్రహ పీడలతో సతమతమయ్యేవారు హనుమాన్ చాలీసా చదివితే ఉపశమనం పొందుతారని నమ్ముతారు. ఇంతటి మహత్తరమైన హనుమాన్ చాలీసా అసలు ఎలా ఉద్భవించిందో ఈ కథనంలో తెలుసుకుందాం.

**వారణాసి వాసి సంత్ తులసీదాస్!**

తులసీదాస్ ప్రతినిత్యం రామ నామాన్ని స్మరిస్తూ ఆనంద సాగరంలో తేలియాడుతుండేవారు. మహా తపఃశక్తి సంపన్నులయిన తులసీదాస్ సన్నిధిలో ఎన్నో మహిమలు ప్రకటితమవుతుండేవి. తులసీదాస్ ప్రభావంతో ఎంతో మంది ఆయన ద్వారా రామనామ దీక్ష తీసుకుని రామనామ రసోపాసనలో తమ జీవితాలు ధన్యం చేసుకుంటుండేవారు. ఎంతోమంది ఇతర మతాలకు చెందిన భక్తులు కూడా రామనామ భజన పరులుగా మారడం కొంతమంది ఇతర మత పెద్దలకు కంటగింపుగా మారింది. ఈ క్రమంలో వారందరు మూకుమ్మడిగా తులసీదాసు మతమార్పిడులకు పాల్పడుతున్నాడని ఇతర మతాన్ని కించపరుస్తున్నాడని లేనిపోని అభియోగాలు ఢిల్లీ పాదుషా వారికి పంపుతుండేవారు. ఈ సందర్భంగా తులసీదాసు మహత్యాన్ని తెలిపే ఒక సంఘటన చోటు చేసుకుంది.

**తులసీదాసు మహత్యాన్ని తెలిపే కథ**

వారణాసిలో నివసించే ఒక సద్బ్రాహ్మణుడు తన ఏకైక కుమారునికి కుందనపు బొమ్మలాంటి అమ్మాయితో వివాహం చేసాడు. వారిద్దరూ చిలకా గోరింకల్లా అన్యోన్యంగా జీవిస్తూ ఉండేవారు. ఊహించని విధంగా విధివక్రించి హఠాత్తుగా ఆ యువకుడు కన్ను మూసాడు. ఆ అమ్మాయి గుండె పగిలి ఘోరంగా విలపించసాగింది. బంధువులు శవయాత్రకు సన్నాహాలు చేశారు. ఆ అమ్మాయి తన భర్త శవాన్ని తీసుకు వెళ్లకుండా అడ్డం పడి రోదిస్తుండటంతో స్త్రీలు ఆమెను బలవంతంగా పట్టుకుని ఉండగా శవ యాత్ర ముందుకు సాగుతోంది.

**తులసీదాస్ ఆశీర్వాదం**

తులసీదాస్ గారి ఆశ్రమం ముందునుంచే శ్మశానానికి వెళ్ళేమార్గం కావడంతో శవయాత్ర ఆశ్రమం దాటే సమయానికి మరణించిన యువకుని భార్య ధ్యానంలో ఉన్న తులసీదాసు పాదాలపై పడి విలపించసాగింది. గాజులు, అందెల సవ్వడికి కళ్లు తెరచి చూసిన తులసి దాసు 'దీర్ఘ సుమంగళి భవ!" అని ఆశీర్వదించారు. అప్పుడు ఆ యువతి "స్వామీ భర్త మరణించి శోకంతో ఉన్న నాలాంటి అభాగ్యురాలిని దీవించినందుకు మహాత్ములైన మీ వాక్కు కూడా వ్యర్థమైందే అని" చింతిస్తున్నాను అనగా, అప్పుడు తులసీదాసు "అమ్మా నా నోట రాముడు అసత్యం పలికించడు... ఒక్క నిమిషం ఆగు!" అంటూ శవయాత్రను ఆపించి రామనామాన్ని జపిస్తూ తన కమండలంలోని పవిత్ర జలాన్ని ఆ శవంపై చల్లాడు. దానితో మరణించిన ఆ వ్యక్తి తిరిగి సజీవంగా లేచి కూర్చున్నాడు. ఆ అద్భుతాన్ని చూసిన ప్రజలు తులసీదాసుకు భక్తిపూర్వకంగా నమస్కరించారు. దీనితో తులసీదాసు ఖ్యాతి మరింత విస్తరించింది. జనం తండోపతండాలుగా తులసీదాసును దర్శించి రామనామాన్ని స్వీకరించి జపించటం ఎక్కువయింది.

**ఢిల్లీ పాదుషాకు ఫిర్యాదు**

తులసీదాసు అంటే గిట్టని అసూయ పరులు ఢీల్లీ పాదుషా వద్దకు వెళ్లి తులసీదాసు రామనామం గొప్పదని ఇతర మతస్థులను మోసం చేసి తన మతంలోకి మార్పిస్తున్నాడని అసత్య ఆరోపణలు చేయసాగారు.

**పాదుషా విచారణ**

ఢిల్లీ పాదుషా విచారణకోసం తులసీదాసును ఢిల్లీ దర్బారుకు పిలిపించి "తులసీదాస్ గారూ మీరు రామనామం అన్నిటికన్నా గొప్పదని ప్రచారం చేస్తున్నారట. నిజమేనా ? అని ప్రశ్నించగా, తులసీదాసు గారు "అవును ప్రభూ! రామనామం తారకమంత్రం. ఆ మహిమ వర్ణింపనలవి కానిది" అన్నాడు. అప్పుడు పాదుషా మొండిగా ఒక శవాన్ని తెప్పించి రామనామం మహిమతో ఈ శవాన్ని బ్రతికించండి! లేదా రామనామానికి ఎలాంటి మహిమ లేదని ఒప్పుకోండి" అని ఆజ్ఞాపిస్తాడు. పాదుషా ఆజ్ఞను నిరాకరించిన తులసీదాసు తులసీదాసు "ప్రభూ! జనన మరణాలు జగత్ప్రభువు ఇష్టానుసారం జరుగుతాయి కానీ మానవుల కోరికలతో కాదని" ఆ శవాన్ని బ్రతికించడానికి నిరాకరిస్తాడు. తన ఆజ్ఞ ధిక్కరించాడన్న ఆగ్రహంతో పాదుషా తులసీదాసును బంధించమని ఆజ్ఞాపిస్తాడు.

**రాముని ప్రార్థించిన తులసీదాసు**

ఆ సమయంలో తులసీదాసు ఈ విపత్కర పరిస్థితి నుంచి రక్షించమని ధ్యాన మగ్నుడయ్యాడు. అంతే ! ఎక్కడి నుంచి వచ్చాయో వేలాది కోతులు సభలోకి ప్రవేశించి తులసీదాసును బంధించడానికి వచ్చిన సైనికుల నుంచి ఆయుధాలు లాక్కుని వారికే గురిపెట్టి, అందరినీ కదలకుండా చేసాయి. సభలోని వారందరూ ఏ కోతి మీదపడి కరుస్తుందోనని హడలిపోసాగారు.

**హనుమత్ దర్శనం**

ఈ కలకలానికి కనులు విప్పిన తులసీదాసు గారికి సింహద్వారం మీద ఆసీనులై ఉన్న హనుమంతుడు దర్శనమిచ్చాడు. అంతే హనుమంతుని దర్శనంతో ఒళ్లు పులకించి, తనను తాను మరచిపోయి తులసీదాసు "జయ హనుమాన జ్ఞాన గుణసాగర............ అంటూ 40 దోహాలతో" అక్కడికక్కడే ఆశువుగా హనుమాన్ చాలీసాతో పవన సుతుని కీర్తించాడు.

**తులసీదాసును అనుగ్రహించిన హనుమ**

తులసీదాసు స్తోత్రానికి ప్రసన్నుడయిన పవన సుతుడు, "తులసీ! నీవు చేసిన ఈ స్తోత్రంతో నాకు ఆనందం కలిగింది! ఏమి కావాలో కోరుకో" అని అన్నారు. అప్పుడు తులసీదాసు హనుమతో "స్వామీ! నేటి నుంచి ఈ స్తోత్రం హనుమాన్ చాలీసాగా ప్రచారంలోకి వస్తుంది. ఈ స్తోత్రంతో నిన్ను స్తుతించిన వారిని అభయమిచ్చి రక్షించమని విన్నవించుకున్నాడు. తులసీదాసు నిస్వార్థ కోరికతో మరింత సంతోషించిన హనుమ"తులసీ! ఈ హనుమాన్ చాలీసా నాకు అత్యంత ప్రియమైనది. ఈ స్తోత్రంతో నన్ను స్తుతించిన వారి రక్షణ భారం నేనే వహిస్తానని వాగ్దానం చేసాడు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ఎ మంగళవారం భక్తితో పఠిస్తే ని పరిపూర్ణ అనుగ్రహాన్ని పొందవచ్చు.

**జైశ్రీరామ్!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మంగళవారం వచ్చిన సంకష్ట చవితి మహాశుభం- ఈ విధంగా వ్రతం చేస్తే కోరికలు నెరవేరుతాయ్!

కలియుగంలోనే శ్రీనివాసుడి అవతారమెందుకు? మూడు ప్రధాన కారణాలు ఇవేనా?కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు సాక్షాత్తు వైకుంఠవాసుడైన శ్రీమన్నారాయణుడే అని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఒక్కో యుగంలో ఒక్కో అవతారాన్ని స్వీకరిస్తాడు. కలియుగంలో శ్రీ మహావిష్ణువు శ్రీనివాసునిగా ఇలపై వెలియడానికి కొన్ని దైవ సంబంధిత కారణాలున్నాయని పురాణాలు చెబుతున్నాయి. ఆ కారణాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



**మొదటి కారణం**

నిరంతరం నారాయణ స్మరణతో తరించే నారద మహర్షి ఒకనాడు వైకుంఠానికి వెళ్లి శ్రీ మహావిష్ణువుకి నమస్కరించి "ప్రభూ! కలియుగంలో మానవుల ఆయుర్దాయం చాలా స్వల్పం. అయినా కూడా వారు ప్రాపంచిక విషయాలపై మక్కువతో భగవంతుని నామ స్మరణను విస్మరిస్తున్నారు. వారిని ఉద్ధరించే తరుణోపాయమే లేదా?" అని ప్రశ్నించాడంట! అప్పుడు నారాయణుడు నారదునితో "ఓ మునీంద్రా! కలియుగంలో నేను శేషాచలం శ్రీనివాసునిగా అవతరించబోతున్నాను.

మానవులు నా కొండకు ఒక్కసారి వచ్చి నన్ను దర్శించి నాకు తల నీలాలు సమర్పిస్తే చాలు వారి పాపాలన్నీ పటాపంచలవుతాయి. అంతేకాదు నా సన్నిధిలో ఒక్క ఆర్జిత సేవ చేసినా అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం వారికి కలిగేలా అనుగ్రహిస్తాను. పాపభారం అధికంగా ఉండే కలియుగంలో నా భక్తుల కోసం నేను శ్రీనివాసునిగా అవతరంచి వారిని ఉద్ధరిస్తాను" అని శ్రీనివాసుడు నారద మహర్షికి తెలిపాడు. అన్నట్లుగానే శ్రీనివాసునిగా అవతరించి భక్తుల పాపాలు పోగొడుతున్నాడు. నారాయణుడు శ్రీనివాసునిగా వెలియడానికి ఇది మొదటి, ముఖ్యమైన కారణం.

**రెండవ కారణం**

ద్వాపర యుగంలో శ్రీమహావిష్ణువు ధరించిన అవతారం శ్రీకృష్ణావతారం. నిజానికి కన్నయ్యను కన్నది దేవకీదేవి అయినా పెంచింది మాత్రం యశోదమ్మ! భగవంతుడైన చిన్ని కృష్ణుని పెంచే అదృష్టం యశోదమ్మకు కలిగింది. ఈ లోకంలో యశోదమ్మ వంటి అదృష్టవంతురాలు వేరొకరు లేరు. యశోదమ్మ కోరకుండానే శ్రీ కృష్ణ పరమాత్మ ఆమెకు రెండు మూడు సార్లు విశ్వరూప దర్శనభాగ్యం కలిగించాడు. చిన్ని కృష్ణుడి బాల్య క్రీడలతో మురిసిపోయిన యశోదమ్మకు శ్రీకృష్ణుని కళ్యాణాన్ని చూడాలన్న కోరిక మాత్రం తీరలేదు. ఆ విషయమై యశోదమ్మ చింతిస్తుండగా శ్రీకృష్ణుడు తన తల్లి యశోదతో తాను కలియుగంలో వేంకటేశ్వరునిగా అవతరిస్తానని, ఆ సమయంలో యశోద వకుళమాతగా తన కళ్యాణాన్ని జరిపించే భాగ్యాన్ని పొందవచ్చునని కృష్ణుడు వాగ్దానం చేసాడంట! వైకుంఠవాసుడైన శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించడానికి ఇది రెండవ కారణం.

**మూడవ కారణం**

శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం త్రేతా యుగానికి ముందే శ్రీ మహాలక్ష్మి వేదవతిగా ఉద్భవించింది. సీతమ్మ దొరికినట్లుగానే, ఈమె కూడా దర్భల మీద దొరికింది. వేదవతికి యుక్త వయసు రాగానే ఆమె తండ్రి వివాహం చేద్దామని సంకల్పించారు. అప్పుడు వేదవతి తాను కలియుగ శ్రీనివాసుని తప్ప వేరొకరిని వివాహమాడనని చెప్పిందట! అత్యంత దుర్లభమైన తన అభీష్టాన్ని సిద్ధింపజేసుకోవడానికి వేదవతి హిమాలయాలకు వెళ్లి తపస్సు చేయసాగింది.

**రావణాసురునికి వేదవతి శాపం**

తపస్సు చేసుకుంటున్న వేదవతిని కామించిన రావణాసురుడు ఆమెను ఎత్తుకు పోవడానికి ప్రయత్నిస్తే అప్పుడు వేదవతి 'ఒక స్త్రీ కారణంగానే నీవు అంతమవుతావని శపించి అగ్నిలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది. ఆ సమయంలో అగ్నిహోత్రుడు ఆమెను కాపాడి, కూతురిగా స్వీకరించాడు. కొన్ని రోజుల తర్వాత రావణుడు సీతమ్మని ఎత్తుకు పోతుండగా అగ్నిహోత్రుడు ఎదురై 'నీ రథంలో ఉన్నది నిజం సీత కాదు అసలు సీత నా వద్ద ఉందని' చెబుతాడు. అప్పుడు రావణాసురుడు సంతోషించి నిజం సీతను అగ్నిదేవునికి అప్పగించి వేదవతిని తనతో లంకకు తీసుకెళ్లాడు.

**పద్మావతిగా శ్రీనివాసుని చేరిన వేదవతి**

రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత అగ్నిదేవుడు నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను" అని మాట ఇస్తాడు. అగ్ని సాక్షిగా అగ్నిదేవునికి ఇచ్చిన మాట ప్రకారం శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించాడు. ఇలా నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగశ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు ంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను"ఈ మూడు కారణాల వలన వైకుంఠనాథుడు శ్రీనివాసునిగా భువిపై అవతరించి భక్తులను అనుగ్రహిస్తున్నాడు.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.


# మారుతి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ లాంఛ్: రూ.20 వేలకే 18 యాక్సరీలు



స్వదేశీ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, తన 'మారుతి సుజుకి ఈకో' (జువఛీ) శ్రేణిని సరికొత్త 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీతో అప్‌డేట్ చేసింది. వాహనంలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయకుండానే, ఈ ప్యాకేజీ ద్వారా ఈ వ్యాన్‌కు మరింత ఆకర్షణీయమైన రూపాన్ని కల్పించింది. ఈ కొత్త యాక్సెసరీల ప్యాకేజీ, మారుతి సుజుకి ఈకో 5-సీట్ల ూజ, 5-సీట్ల ూజ జచీ+ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ప్రామాణిక () వాహన ధర కంటే అదనంగా రూ. 20,000 చెల్లించడం ద్వారా దీనిని పొందవచ్చు. ఈ ప్యాకేజీ అసలు విలువ రూ. 37,000 అని కంపెనీ పేర్కొంది. అయితే దీనిని ప్రస్తుతం రూ. 19,999 ప్రత్యేక ధరకే విక్రయిస్తున్నట్లు తెలిపింది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలో ఏం ఉన్నాయి?: మారుతి ఈకో వాహనంలో కాస్తంత ప్రీమియం రూపాన్ని ఆశించే కొనుగోలుదారుల కోసం ఈ 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీని రూపొందించారు. ఇందులో కారు బాహ్య (), అంతర్గత () భాగాలకు సంబంధించిన మొత్తం 18 ఉపకరణాలు () ఉన్నాయి. బాహ్య భాగం కోసం, ఈ ప్యాకేజీలో రియర్ స్పాయిలర్, గార్నిష్‌లతో కూడిన ఫాగ్ ల్యాంప్?లు, వీల్ కవర్లు, డోర్ వైజర్‌లు, మడ్ ఫ్లాప్‌లు క్రోమ్ బ్యాడ్జింగ్ వంటి ఎలిమెంట్లు ఉన్నాయి.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలోని క్యాబిన్ ఉపకరణాలు: క్యాబిన్ విషయానికి వస్తే, మారుతి ఈ వాహనానికి సీటు కవర్లతో పాటు ఒక ఇంటీరియర్ స్టైలింగ్ కిట్‌ను కూడా జోడించింది. ఈ ప్యాకేజీతో పాటు, బాడీ రంగులోనే ఉండే బంపర్లను కూడా అందిస్తోంది. ఇది మెటాలిక్ గ్లిస్టనింగ్ గ్రే (మెటాలిక్ బ్రిస్క్ బ్లూ ( రంగులలో లభిస్తుంది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ ధరలు: ఈ కొత్త ప్యాకేజీ ధర, సాధారణ మారుతి ఈకో ధర కంటే కాస్త ఎక్కువగా ఉంది. దీని 5-సీట్లూజ వేరియంట్ ధర రూ. 5.54 లక్షలు (ఎక్స్-షోరూమ్) కాగా, 5-సీట్ల ూజ జచీ+ వెర్షన్ ధర రూ. 6.36 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ స్టార్ ఎడిషన్ ఎంపిక చేసిన మారుతి సుజుకి రీనా ఉల ద్వారా విక్రయించే అవకాశం ఉంది.

మారుతి సుజుకి ఈకో ఇంజిన్: ఈ ప్యాకేజీ కింద, సుజుకి ఈకోలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయలేదు. ఇప్పుడు ఈకో అదే 1.2-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను వినియోగిస్తుంది. ఇది 81 ఎప్త్రజూ శక్తిని, 105 టార్క్‌ను అందిస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.అంతేకాకుండా, ఈ ఇంజిన్ వేరియంట్‌లో కూడా లభిస్తుంది. పై నడుస్తున్నప్పుడు ఈ ఇంజిన్ 70.67 ఎప్త్రజూ పవర్, 95 చీటార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీన్ని బట్టి చూస్తే, మారుతి ఈకో 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీ ప్రధానంగా లుక్, యాక్సరీలపైనే దృష్టి సారిస్తుందని అర్థమవుతుంది.మారుతి సుజుకి ఈకో భారత్‌లో సుజుకి అత్యంత మన్నికైన యుటిలిటీ వాహనాల్లో ఒకటిగా కొనసాగుతోంది. సింపుల్ లేఅవుట్, ప్రాక్టికల్ క్యాబిన్, తక్కువ రన్నింగ్ కాస్ట్ ఇమేజ్ కారణంగా కమర్షియల్ యూజర్లతో పాటు కొందరు ప్రైవేట్ కొనుగోలుదారులకు కూడా ఇష్టమైనదిగా కొనసాగుతోంది.

# అపరాధ భావం'తో బాధపడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!



కొన్నిసార్లు కారణం ఉన్నా, లేకపోయినా మన కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్?పై కోప్పడుతుంటాం. వారిని మాటలతో, చేతలతో బాధపెట్టిన పరిస్థితులూ ఉంటాయి. అయితే, ఆ టైంలో 'నేను చేసేది సరైందే' అనిపించినా, కొంత సమయం గడిచిన తర్వాత 'నేను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది' అని పదేపదే అనుకుంటుంటాం. తప్పు చేశామనే అపరాధ భావం మనల్ని పట్టి పీడిస్తుంటుంది. పోనీ వారి దగ్గరకు వెళ్లి సారీ అడుగుదామంటే మనసొప్పదు. ఇలా బాధపడటం వల్ల మన మనసూ కుదుటపడదట. అందుకే, ఈ అపరాధ భావన నుంచి బయటపడి తిరిగి మామూలుగా మారడానికి నిపుణులు కొన్ని సలహాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పొరపాటు జరగకుండా : చాలామంది ఏదైనా పొరపాటు చేసినప్పుడో లేదా వివిధ కారణాల వల్ల ఇతరులపై కోపం ప్రదర్శించినప్పుడో తప్పు చేశామనే భావనతో ఉంటారు. అయితే, ఇలా బాధపడే ముందు, అసలు మనం చేసింది తప్పా? ఒప్పా? అని ప్రశాంతంగా ఆలోచించుకోమంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మనపై మనం నియంత్రణ కోల్పోతూ ఉంటామట. మరి కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే పొరపాటు జరగవచ్చు. కాబట్టి, జరిగిన సంఘటనను ఓ సారి గుర్తు చేసుకోవాలి. దీనివల్ల పొరపాటు ఎక్కడ చేశామో అర్థం అవుతుంది. మళ్లీ అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. తద్వారా మనలో ఉన్న అపరాధ భావన తొలగిపోతుంది. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే - ముఖం అందంగా మెరిసిపోతుందట!

పదేపదే తలచుకోవద్దు : ఏదైనా పొరపాటు జరిగినప్పుడు చాలామంది దాన్ని పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంటారు. కొన్ని సార్లైతే జరిగింది చిన్న సంఘటనే అయినా, దాని వల్ల పెద్దగా నష్టమేమీ జరగకపోయినా, చేసిన తప్పునే మళ్లీమళ్లీ తలచుకుంటూ బాధపడిపోతుంటారు. అయితే, చిన్న విషయాలకు కూడా ఇలా అతిగా ఆలోచించడం వల్ల మనసు తప్పు చేశామనే భావనతో నిండిపోయి, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడడం మంచిదని చెబుతున్నారు.క్షమాపణ కోరండి : కొన్నిసార్లు అకారణంగా ఎవరినైనా నిందించినా వారి కంటే మనమే ఎక్కువగా బాధపడుతూ ఉంటాం. కానీ, వారి ముందు ఆ భావాలను బయపెట్టలేం. అందుకే, వారి ముందుకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయలేం. మరి కొంతమందైతే కేవలం వారితోనే కాకుండా వారికి సంబంధించిన వారితోనూ స్నేహపూర్వకంగా ఉండలేరు. దీంతో అనవసరంగా దూషించామనే భావన ఇంకా ఎక్కువైపోతుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ భారాన్ని దించేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దీనికోసం మీరు ఎవరిని దూషించారో వారి దగ్గరకు వెళ్లి సారీ అడగండి. అసలు ఎలాంటి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందో వారికి వివరించండి. అలాగే, జరిగిన సంఘటనను మళ్లీ చేయనని వారికి హామీ ఇవ్వండి. అప్పుడు పెద్ద మనసుతో వారే మిమ్మల్ని మన్నించేస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ మనసు కూడా తేలికపడుతుందని వివరిస్తున్నారు.

